

# త్వరలో నర్మెట ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం

నంగునూరు మండలం నర్మెటలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలంలోని నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందరరేగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల




సిద్దిపేట సంగారెడ్డి మెదక్


బుధవారం 6 ఆగస్టు 2025

పేజీలు : 10


## వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వికలాంగులు, చేయూత పింఛన్ దారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోహెడ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎంఎస్పి జాతీయ నేత మరియు సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ, విహెచ్పి జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్, వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు చిట్యాల సంపత్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురాం మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్





# నిలిచిపోయిన పనులు

అసంపూర్తిగా షాపింగ్ కాంప్లెక్స్

పటాన్‌చెరు కూరగాయల మార్కెట్ యార్డులో కొత్తగా 168 షాపుల నిర్మాణం

బీఆర్ఎస్ హయాంలో రూ. 20.46 కోట్లతో కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం

నిధులు లేక మధ్యలో నిలిచిపోయిన పనులు

ఆదాయం ఉన్నా సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ విఫలం

తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని బిజినెస్ చేస్తున్న వ్యాపారులు

**పటాన్‌చెరు**

వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు బీఆర్ఎస్ సర్కార్ హయాంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు కూరగాయల మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేసింది. అక్టోబర్ రెండో తేదీన (2023లో) పటాన్‌చెరు కూరగాయల మార్కెట్‌లో రూ. 20.46 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసేందుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో పాటు పలువురు శంకుస్థాపన చేయగా..ఈ కాంప్లెక్స్‌లో 168 షాపులు నిర్మిస్తున్నారు. మార్కెట్‌కు రోజూ మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పండించిన ఉల్లిగడ్డ, కూరగాయలు విక్రయించేందుకు రైతులు వస్తారు. ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఆదాయం లక్ష్యం రూ. 7కోట్లుకాగా ప్రతి ఏడాది రూ.7 కోట్లు వసూలు చేస్తున్నారు. పటాన్‌చెరులో కూరగాయల వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2023లో రూ. 20.46 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. మార్కెటింగ్ ఇంజినీరింగ్ అధికారులు టెండర్లు పిలిచి పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదు.నిధులు లేక పాషింగ్ కాంప్లెక్స్ పనులు మధ్యలో నిలిచిపోయాయి. మార్కెట్‌లో విశాలమైన స్థలం ఉంది. దీంతో మార్కెట్‌ను విస్తరించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేం దుకు కృషి చేసింది. పటాన్‌చెరుకు హైదరాబాద్ పట్టణం సమీపంలో ఉండడంతోపాటు గుడిమల్కాపూర్ మార్కెట్, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు, మలక్‌పేట గంజ్‌మార్కెట్ , కొత్తపేట మార్కెట్ తరహాల్లో అభివృద్ధి చేసేందుకు కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. రాష్ట్రంలో రాజకీయ మార్పులు రావడంతో కాంప్లెక్స్ నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

**హైదరాబాద్ :** సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు.సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్థాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్టడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్థాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించే? ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా అమాతం పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే విజ్జులతకు లుక్ అవుట్ నోటీసులిచ్చిన పోలీసులు ,పాస్ పోర్టు ఎంట్రీ ఆధారంగా గుర్తించి, విదేశాలకు పారిపోకుండా ఆపగలిగారు. డాక్టర్ నమ్రతతో కలసి సరోగసి, ఐవిఎఫ్ లను విజ్జులత నిర్వహించేవారని తేలింది. సరోగసి కోసం వచ్చే దంపతుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నమ్రత తనపై ఎవరికీ అనుమానం రాకుండా , సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అనుమతులు విజ్జులత పేరుతో తీసుకున్నట్లుగా విచారణలో తేలింది. తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫ్రీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్థాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ ఆర్ ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు.హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఓవైపు డాక్టర్ నమ్రతను విచారిస్తూనే, కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు నిందితులను కూడా వేరువేరుగా విచారిస్తున్నారు. ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లలో వరుస తనిఖీలు నిర్వహించిన పోలీసులు ,పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## జూనియర్లకు మంత్రిపదవిచ్చారు నాకివ్వలేదు

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి**

**నల్లగొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నాకు పదవులు కాదు, ప్రజలు ముఖ్యమని అన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేది.. అయినా మునుగోడు ప్రజలే ముఖ్యమని ఇక్కడ పోటీచేశానని అన్నారు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి. అప్పుడు..మంత్రి పదవి ఇస్తా అంటేనే కాంగ్రెస్ లోకి బ్యాక్ అయ్యా. జూనియర్ లకు మంత్రి పదవి ఇచ్చి.. నన్ను దూరం పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అనేది వాళ్ళ విజ్ఞత. మునుగోడు అభివృద్ధి మాత్రం నా బాధ్యత. పదవుల కోసం దిగజారి కాళ్లు పట్టుకునే నైజం నాది కాదు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి, నాకెందుకు పదవులు. మంత్రి పదవి కావాలా..? మునుగోడు ప్రజలు కావాలా..? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని అన్నారు. ప్రజల కోసం మరోసారి పదవి త్యాగానికైనా రెడీ.. బీఆర్ఎస్ హయంలో రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి తెచ్చా. ప్రజల కోసం మళ్ళీ రాజీనామాకైనా రెడీ అని అన్నారు. ..

## 1611 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు నిధుల విడుదల చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..**

**నిధులు విడుదల చేస్తామని హామీ**

**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశల్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



**కోహెడ, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వికలాంగులు, చేయూత పింఛన్ దారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోహెడ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎంఎస్పి జాతీయ నేత మరియు సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ, విహెచ్పి జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్, వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు చిట్యాల సంపత్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురాం మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్‌ను రూ.4000 నుండి రూ.6000కి, చేయూత, ఆసరా, వ ృద్ధుల పెన్షన్‌ను రూ.2000 నుండి రూ.4000కి పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హైదరాబాద్ లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించే “వికలాంగుల మహా గర్జన” సభ ద్వారా ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు.విహెచ్పీఎస్ కోహెడ మండల నూతన కమిటీ అధ్యక్షుడు: దుంబాల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు బానోతు రవి, ఇట్టబోయిన చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి కటికె జ్వాల వెంకటచారి,కార్యదర్శి సూరి మణిందర్,సహాయ కార్యదర్శి చిట్యాల సంపత్,కోశాధికారి కందిరాజు రెడ్డి,సభ్యులు ఎసి రెడ్డి ధర్మయ్య, సిరి సంజీవరెడ్డి, జక్కుల సౌభాగ్య, అప్పిస కనకయ్య,గౌరవ సలహాదారు సంది రాజిరెడ్డి,కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఎనగంధల లక్ష్మీనారాయణ, కోహెడ మండల ఎంఎస్పి ఇంచార్జి మంద మల్లేశ్ మాదిగ, కో కన్వీనర్ లింగంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే!

**రైతులకు సాగునీ ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు**

**ఇది ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ**



**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే..!. నని రైతులకు సాగునీ ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు.. ఇప్పుడు హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరన్నారు. ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.‘ 20 నెలలు కావస్తున్నా.. ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేక ఇప్పటికే చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి మహాపాపాన్ని మూటగట్టుకున్నారు. బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలకు కూడా ఉరివేస్తే.. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరు. రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు, ఇప్పుడు హైదరాబాద్ లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట.ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి తీరని నష్టాన్ని కలిగించారు. బీఆర్ఎస్ ప్రగతి ప్రస్థానంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేని రాజధాని వాసులకు మళ్లీ కరెంట్ కష్టాలను పరిచయం చేసిన పాపం రేవంత్‌దే. ఓవైపు అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, ఇంకోవైపు వర్షాలకు దెబ్బతిన్న రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే.. ఫ్రీ వాటర్ స్కీమ్‌ను కూడా గండికొట్టాలని చూస్తున్న రేవంత్‌కు కర్రు గాల్చి పెట్టేందుకు హైదరాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు’ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# భాజపా తోనే అభివృద్ధి

**జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**కొల్చారం( ప్రజాజ్యోతి )ఆగస్టు 5** భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివ ృద్ధి అని ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజలకు అందుతుందని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు తో కలిసి డోర్ స్టిక్కర్స్ మరియు కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్ర గా మీ గా నిలుస్తుంది అన్నారు . కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ సంక్షేమ పథకమైనా నేరుగా ప్రజలకు చేరుతుందని అన్నారు. స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్, ఉపాధ్యక్షులు వెంకట్, మాజీ ఉపాధ్యక్షులు ప్రకాష్, నాయకులు అరుణ్ , బూత్ అధ్యక్షులు సురేష్, మానయ్య, మహేష్ యాదవ్ ,శివ , అంజి నాయక్ , బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశ్రమలో గ్యాస్ లీకేజ్ తో 8 మంది కార్మికులకు అశ్వత

**కూచారం శ్రీ ఎన్ ల్యాబ్ లో ఘటన తప్పిన పెను ప్రమాదం**
**వార్తలు రావద్దంటూ కొంతమందికి చేతివాటం చూపిన శ్రీ ఎన్ ల్యాబ్ పరిశ్రమ యజమాన్యం?**

**మనోహరాబాద్, ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని కూచారం పారిశ్రామిక వాడలో గల శ్రియన్స్ ల్యాబ్ లిమిటెడ్ పరిశ్రమలో కెమికల్ పైప్ లైన్ మంగళవారం,లీక్ అవ్వడంతో ఒక్క సారిగా కమికల్ వాసన రావడంతో శ్వాస తీసుకోవడంలో కార్మికులు ఇబ్బంది పడడంతో ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడడంతో అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించరని సమాచారం.కాగా గత కొద్ది రోజులుగా ఈ సమస్య ఉండటంతో చుట్టూ ప్రక్కల చెట్లు కూడా దెబ్బతిన్నాయి అని చుట్టూ ప్రక్కల వారికి కూడా కెమికల్ దుర్వాసన వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.




పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలి

**అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా ద ృష్టితో ముందుకెళ్లాలి**
**నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి**
**జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**సంగారెడ్డి ,ఆగస్టు 5 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల మహిళా ప్రాంగణం సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మంగళవారం సందర్శించి, నిర్వహణ, సేవల నాణ్యతను పరిశీలించారు .డిఆర్డిఏ జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఈ బంక్ ను మహిళలే స్వయంగా నిర్వహిస్తుండడం చాలా గర్వకారణమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు కోటీశ్వరులుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు . ప్రభుత్వం మహిళలకోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు . మహిళల చేతిలో పెట్రోల్ బంక్ నిర్వహణ అన్నది మహిళా సాధికారతకు ఒక మైలురాయి అన్నారు. మహిళలు ఇప్పుడు ఉద్యోగాలకే పరిమితమయ్యే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలను స ృష్టించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు . మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలని అన్నారు . పెట్రోల్ బంక్ లో నిర్వహణ సంబంధిత వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్, రోజువారి అమ్మకాలు, యూపీఏ ట్రాన్సాక్షన్ వివరాలను పరిశీలించి, ఖచ్చితమైన లెక్కలు ఉండాలని సూచించారు. అలాగే, వినియోగదారులకు అనుకూలంగా స్టాక్ బోర్డు, సిటిజన్ చార్ట్, అత్యవసర నెంబర్లు



స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి అని హితవు పలికిన కలెక్టర్ , ఖాళీ బాటిల్స్ లలో పెట్రోలు అమ్మకూడదు ఇది చట్ట విరుద్ధం. లీగల్ మెట్రాలజీ శాఖ తరచుగా తనిఖీలు చేసి నాణ్యత, పరిమాణాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అలాగే, బంక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మౌలిక అవసరాలను కల్పించాలన్నారు. ఈ సందర్భముగా కలెక్టర్, పెట్రోలు పోసుకోవడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు మహిళలు నడుపుతున్న బంక్ లో సురక్షితంగా, వేగంగా సేవలు అందుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ సూర్యారావు , ఏ పి ఎం లు సంబంధిత అధికారులు, జిల్లా మహిళా సమైక్య ప్రతినిధులు , బంక్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండాలి

**-డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన,**
**పరిశుభ్రతపై కమిషనర్ పర్యవేక్షణ**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** బొల్లారం పురపాలక పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల కార్యాచరణలో భాగంగా 65వ రోజున ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు 'నషా ముక్త్ భారత్ – 2047' కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్థాల వినియోగ నియంత్రణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల కు అవగాహన కల్పించారు అనంతరం మెప్మా, మహిళా స్వయం సహాయక సంఘాలతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ మరియు ఉత్పత్తుల ప్రదర్శన మేళాను నిర్వహించారు. కమిషనర్ కిషన్ స్వయంగా పలు కాలనీల్లో పరిశుభ్రత చర్యలను పరిశీలించి, తడి పొడి చెత్త వేరు చేయడం, స్వచ్ఛ్ ఆటో ద్వారా చెత్త సేకరణపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.అనంతరం భువన్ జియో ట్యాగింగ్ సర్వేలను వార్డు ఆఫీసర్లు పర్యవేక్షించారు, పలువురు అధికారులు, సిబ్బంది, పారిశుద్య కార్మికులు, ప్రజలు సదస్సుల్లో పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు దరఖాస్తు చేసుకోండి.

**బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం**



**అల్లాదుర్గం ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేత ృత్వంలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పథకమైన ( ఎన్ ఎఫ్ బి ఎస్) నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంకు అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం కోరారు. సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ 60 సంవత్సరాల లోపు కుటుంబ పెద్ద మరణిస్తే ఆయా స్థానిక గ్రామపంచాయతీలో కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం 20000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, కార్యకర్తలు వారికి సహాయం చేయాలని కోరారు.

## భావితరాల కోసం మొక్కలు నాటుదాం.



**అల్లాదుర్గం ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్వర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రతి ఒక్కరు విరివిరిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలను నాటటమే కాదు వాటిని సంరక్షించి చెట్లుగా ఎదిగినప్పుడే సమాజానికి బంగారు కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలు గా మార్చాలి

**జిల్లా కలెక్టర్, పి ప్రావిణ్య**

**సంగారెడ్డి, ఆగస్టు 5 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ విద్య కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలి తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన కల్పించాలి అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల లో చేర్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సందరరేగా సిబ్బంది కి సూచించారు. ఎవరు కూడా ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి




అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని పిల్లల అభివృద్ధి పై అసెస్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని ఈ సందరరేగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే పట్టపగలే విద్యుత్ సరఫరా నిలిపివేత**

**పొలాలు ఎండుతున్న పట్టించుకున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోరా ప్రభుత్వం**

**అనవసరబాద్, ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి)** నిత్యం మండలంలో పట్టా పగలే రైతులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తూ ఏదో ఒక సాకుతో కహానీలు చెప్తున్నారు. ఇదిలా ఉంటే వర్షాలు పడినప్పుడు వరి చేన్లో నీరు లేకపోవడంతో బీటెల్ వాడుతున్నాయని మనోహరాబాద్ మండల రైతులు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు. గ ృహ జ్యోతి పేరుతో ఉచిత కరెంటు అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ అధికారుల ఇష్టారాజ్యంగా రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని రైతులు ఆటో గ్రామాల ప్రజలు విద్యుత్ అధికారులపై వాపోతున్నారు. పై సంబంధిత అధికారులు గుడ్డు గుర్రం పళ్ళు తోముతున్నారా కింది స్థాయి అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోకపోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అంటే కరెంటు పోవడమా లేక అధికారుల నిద్రమత్త అనే అంశంపై పలువురు విమర్శలు



గుప్పిస్తున్నారు. విద్యుత్ అధికారి ఏ ఈ ఫోన్ కలవకపోవడంతో కనీసం సబ్ స్టేషన్ లో ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయకపోవడం మరో శోచనీయమని పలు రైతులతో పాటు గ్రామ ప్రజలు ఆవేదన ఇలాగైతే త్వరలోనే మనోహరాబాద్ విద్యుత్ సబ్టేషన్ ముట్టడిచ్చే అవకాశాలు ఉంటాయని రైతులు హెచ్చరిస్తున్నారు. విద్యుత్ అధికారి అయిన బాధ్యత లేకుండా వహించడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారి ఏఈ వెంకటేశ్వరను బదిలీ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# మద్దూరి లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

**పిఎసిఎస్ చైర్మన్**

**చింతల వెంకట్ రామ్ రెడ్డి.**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 05:** శివంపేట మండలం ఉసిరిక పల్లి (కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది,విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి,ఆ



కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి నేనున్నాను అని భరోసా కల్పించి ఆ కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాలరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యగౌడ్, లక్ష్మి నారాయణ, బిక్షపతి గౌడ్, రాంచేందర్ గౌడ్, ప్రవీణ్, దుర్గ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ

**ుమహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం**



**చిన్నశంకరంపేట( ప్రజాజ్యోతి)** చిన్నశంకరంపేట మూగజీవాలకు ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్నశంకరంపేట మండలం లోని పశు వైద్య శాలను గవ్వల పల్లి లో వ్యాపార కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందరరేగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ, పశువులకు వ్యాక్సినేషన్ వంటి అంశాలను క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశు అందించాలని అన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల నిల్వలు అడిగి తెలుసుకున్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పశు వైద్య ఆసుపత్రి సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతూ సేవలు విస్తృతపరచాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య, పశు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 05బీ** కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చెంది గ్రామంలో చోటు చేసుకుంది,గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం చండీ గ్రామానికి చెందిన సిద్దిపేట జిల్లా ఎలకంటి గ్రామానికి చెందిన కుమ్మరి నాగమణిని శివ్వంపేట మండలం చండీ గ్రామానికి చెందిన సతీష్ కు ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం జరిపించారు, సాఫీగా సాగుతున్న సంసారంలో అత్త కోడళ్ళ మధ్య వంట విషయంలో తగాదా జరిగింది,మనస్థాపానికి గురైన కుమ్మరి నాగరాణి (26) ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది, విషయం తెలుసుకున్న మ ృతురాలి కుటుంబీకులు వాహనాలలో చెంది గ్రామం చేరుకుని,అత్తగారి ఇంటిపై దాడికి పాల్పడ్డారు,దాడిలో టీవీ,కారు,రేకులు పలు వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి,దాడికి దిగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి, మ ృతురాలి భర్త,అత్త కుటుంబ సభ్యులు పరారీలో ఉన్నారు,విషయం సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్సై రాజు,ఏఎస్ఐ సాయిలు సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులు సుమారు 30 మంది వరకు అక్కడికి చేరుకొని మ ృతురాలి బంధువులను సమదాయిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షించారు, మ ృతురాలికి ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు

# ఇమామ్ మోజం లకు.గౌరవ వేతనం

## యధావిధిగా గత కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చినట్లు ఇవ్వాలి

మాజీ కో ఆప్షన్ సభ్యులు
ఎండి లాయక్



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 05:** శివ్వంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి లాయక్ మాట్లాడుతూ,, కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం ఇవ్వాలి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఎలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చారు మరి ఇప్పుడున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతున్నారు మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు మన తెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తూ ఉన్నారు మరి వారికి ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతున్న అని అన్నారు, ఇప్పుడు ఆదయ ధ్రువీకరణ పత్రం. అడగడం సరైంది కాదు మరి వాళ్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారు వాళ్ల దగ్గర సమయం కూడా ఉండదు ఆధార్ కార్డు పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది,మరి ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే ప్రకారం ఇచ్చారు ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్ మౌజం లు ఇబ్బంది పడుతున్నారు అని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని అలాగే ఎన్నికల అప్పుడు ఇమామ్ మోజం లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిఆర్ఎస్ ప్రభుత్వం 5000 ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమా ములకు12000, మోజంలకు10000, ఇస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వారి గౌరవేతనం వెంటనే చెల్లించాలనిడిమాండ్ చేశారు.

# చేర్యాల ప్రాంత ఇక్కట్ల పై ఆలోచన చేయకపోతే..

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల చేత పార్టీలకు ఇక్కట్లు తప్పవు
విద్యార్థులకు చేర్యాల ప్రాంత వైభవాన్ని, డివిజన్ అంశం యొక్క ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించాలని విజ్ఞప్తి



**చేర్యాల ఆగస్టు05(ప్రజాజ్యోతి):** ఈ నెల 12న విద్యా సంస్థలకు బంధు పిలుపునిచ్చిన సందర్భంగా నేడు ప్రతి పాఠశాలకు ప్రతి విద్యార్థికి రెవెన్యూ డివిజన్ అంశం ప్రాధాన్యత తెలువాలని కోరుతూ మంగళవారం చేర్యాల జేఏసీ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత పరిధిలో ఉన్నటువంటి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట, మండలాల పరిధిలో పనిచేస్తున్న ప్రతి ప్రధానోపాధ్యాయులు, ప్రతి ఉపాధ్యాయులు, మీ పాఠశాలలోని విద్యార్థులకు చేర్యాల ప్రాంత వైభవాన్ని, చేర్యాల రెవిన్యూ డివిజన్ అంశం యొక్క ప్రాధాన్యతను వివరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులే రేపటి ఈ ప్రాంత నికార్సైన హక్కుదారులు, వారసులు, పట్టాదారులు కాబట్టి ఈ ప్రాంతం యొక్క భౌగోళిక, సామాజిక, రాజకీయ పరిపాలన పై స్పష్టమైన అవగాహన ఆలోచన కలిగి ఉండటానికి ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయవలసిందిగా కోరారు. చేర్యాల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న నాయకులు, రానున్న స్థానిక సంస్థల టికెట్ల కోసం మీ పార్టీ ఇంచార్జి ల వద్దకు పరిగెత్తకండి, ఈ ప్రాంత ప్రజల యొక్క ఇక్కట్ల గురించి ఆలోచన చేయండి, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను, అవసరాలను పక్కకు పెడితే రేపు రానున్న రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రజల చేత మీకు ఇక్కట్లు తప్పవని, ఓట్ల కోసం గ్రామాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయడం కాదు, ప్రజలను రెవెన్యూ డివిజన్ అంశంపై సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయండి అని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, కరెడ్ల రాజిరెడ్డి, ఈరి భూమయ్య, ఎక్కలదేవి సుధాకర్, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహ చారి, గడిపే రవి,కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, మల్లం అంజయ్య, సుంకోజు రజిత, నిమ్మల పర్వరాములు, దాసరి హరిబాబు, సిద్దిరాం భద్రయ్య, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంఘం ఎన్నికల్లో ముదిరాజులు సత్తా చాటాలి



**నంగునూరు( ప్రజా జ్యోతి)** రాజ్యాధికారంతోనే ముదిరాజ్ వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని ముదిరాజ్ సంఘం నేతలు అభిప్రాయ పడ్డారు. ముదిరాజ్ సంఘం సమావేశాన్ని మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగంలో ముదిరాజ్ వర్గం ఎదుగుదల కోసం చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ పథకాలైన స్వయం ఉపాధి పథకాలతో పాటు, రాయితీ రుణాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఆర్థిక స్వావలంబన కోసం బృంద వ్యాపారాలకు, సహకార సంఘాలకు ప్రభుత్వం రుణాల అందించి ముదిరాజ్ లకు తోడ్పాటును అందించాలని కోరారు. రాజకీయ రంగంలో ముదిరాజుల కు ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిచేలా ప్రణాళిక రూపొందించారు. రాజకీయంగా బలంగా మారడానికి వర్గాల మధ్య ఐక్యత ముఖ్యమని పేర్కొన్నారు. ముదిరాజ్ లు అందరూ ఏకతాటిపై నడవాలని సమావేశంలో నిర?యించారు. ఈ కార్యక్రమంలో గౌరబోయిన సంపత్, కొండిల్ల రాజు, శ్రీను, ఎల్లయ్య, రాజయ్య, ఎల్లదాసు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, ఆయా గ్రామాల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి

**సంగారెడ్డి , ఆగస్టు 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం. జిల్లాలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ అధ్యక్షతన బయో మెడికల్ లిస్ట్ మేనేజ్మెంట్ 2016 అమలుపై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు , ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పటల్ ల నుండి బయో మెడికల్ వర్గాల సేకరణ, వ్యర్థాల నిర్వీర్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆరోగ్య సంరక్షణ సంస్థలు (హాస్పిటల్ లు, ల్యాబ్లు, క్లినిక్) ఇలాంటి అనుమతులు పొందకుండా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తే సంబంధిత సంస్థలను మూసివేయడానికి బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం ప్రకారం ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజిమెంట్ నిబంధనలు పాటించకపోవడం తమ ద ృష్టికి వచ్చిందని అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పిటల్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం పై మొదటగా రెండు వారాల పాటు అవగాహన కార్యక్రమాలు కలిసి నిర్వహిస్తారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి హెల్త్ కేర్ సెంటర్‌తో ఫాలో అప్ చేయాలని అధికారులకు సూచించారు. హెల్త్ కేర్ ఫెసిలిటీస్ లు, కామన్ బయో – మెడికల్ వెస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీస్ తో సమన్వయము కలిగి ఉండాలని, వ్యర్థాల నిర్వహణలో విధివిధానాలను పాటించాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని ఆరోగ్య సంస్థలు తమ బాధ్యతను గుర్తించుకొని ఇబ్బందులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బయో మెడికల్ విర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది అని అందువల్ల హెల్త్ కేర్ ఫెసిలిటీ సంస్థలు పాటించాలన్నారు . అందుకు అనుగుణంగా అన్ని అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్విరాన్మెంటల్ రీజినల్ ఇంజనీర్ గీత సఫారీ, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల , గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ పద్మ, ప్రైవేట్ హాస్పిటల్ ప్రతినిధి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 5 .** చిన్నకోడూరు గ్రామపంచాయితీలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, ఎ సిడిపిఓ రేణుక , చిన్నకోడూరు సెక్టార్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి హెల్త్ సూపర్‌వైజర్ బూమవ్వ తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు , ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలతో నేరాల కట్టడి

సీఐ లతీఫ్

**తొగుట ఆగస్టు05(ప్రజా జ్యోతి):** తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయం ముందు మరియు గ్రామానికి చెందిన పరుశరాములు గౌడ్ ఇంటిముందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎస్ఐ రవికాంత్ రావు తో కలిసి తొగుట సిఐ లతీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిఘానేత్రాల ఏర్పాటుకు యువత, గ్రామస్తులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలుండదని, జరిగినా గుర్తించడానికి వీలుంటుంది అని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామాలలో దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను వేటిని కూడా ఓపెన్ చేయొద్దని సూచించారు. యువత గంజాయి ఇతర మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు తగిన



జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసిన వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి సంతోష్,పోలీస్ కానిస్టేబుల్ నాగరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్వరలో నర్మెట ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం

కలెక్టర్, హైమావతి

**నంగునూరు( ప్రజా జ్యోతి )** నంగునూరు మండలం నర్మెటలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలంలోని నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున తగిన ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తాత్కాలిక హెలిప్యాడ్ నిర్మించాలని చెప్పారు. ముంద్రాయి నుండి నంగునూరు వరకు రోడ్డుకు ఇరువైపుల చిన్న చిన్న చెట్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీ అప్రోచ్ రోడ్డు, ఫ్యాక్టరీ లోపల రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. ఫ్యాక్టరీలో భూమిని చదును చేసి రోడ్డు వెంట మొక్కలను నాటాలని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిథుల ఆహ్వానంలో పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేదిక అలంకరణతో పాటు, తెర(స్క్రీన్)లను ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్



రైతుల విజయ గాథలు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ వీడియోలను ప్రదర్శించాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వీఐపీలకు, సభకు వచ్చే రైతులకు వసతులు కల్పించడంతోపాటు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్?, ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫామ్ ఆయిల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్ ఈ ఈ, రోడ్లు భవనాల శాఖ డీ ఈ, నంగునూరు అధికారులు పాల్గొన్నారు

# రాయవరంలో గ్రామసభ రసాభాస

**పారిశుధ్యంపై ప్రజల నిలదీత**

**నిధులు లేకపోవడంతో నిర్వహణ కరువు**

**జగదేవపూర్: ఆగష్టు 05(ప్రజాజ్యోతి)** ఊరిలో మురికి కాల్వలు నిండి కంపు కొడుతున్నాయి. విధి లైట్లు లేక వీధులన్నీ చీకటుమాయంగా ఉన్నాయి.. తాగునీళ్ల సరిగా రాక తిప్పాల



రాయవరంలో చీకట్లు కమ్ముకుంటున్నాయని వాపోయారు. నడవలేని పరిస్థితులు ఉన్నాయని భయంతో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి కాల్వలు శుభ్రం చేయక కాలనీలన్నీ కంపు కొడుతున్నాయని వాపోయారు.

పడుతున్నాం..అంటూ రాయవరం గ్రామస్తులు మంగళవారం జరిగిన గ్రామసభలో అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బిఎస్పీ నియోజకవర్గ నేత గుర్రం ఎల్లం, గ్రామ నాయకులు మాట్లాడుతూ వారం రోజులుగా గ్రామంలో సరిగా తాగునీరు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడం లేదని తెలిపారు. విధి లైట్లు రాక నెలలు గడుస్తున్నాయని, రాత్రి అసలే వర్షకాలం ఆపై వ్యాధులు వచ్చే కాలం కంపుతో రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. నిండి నెలలు గడుస్తున్న పరిశుభ్రంగా తీయడం లేదన్నారు. గ్రామ కార్యదర్శిని అడిగితే నిధులు లేవని చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీకి సంబంధించిన బకాయిలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## కొరత లేకుండా రైతులకు ఆగ్రోస్ కేంద్రాల ద్వారా యూరియా

వ్యవసాయ శాఖ

ఏడిఏ బాబు నాయక్



**రాయపోల్, ఆగస్టు 05 ప్రజా జ్యోతి :** యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు నాయక్ హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించి యూరియా పంపిణీ తీరును రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఫర్టిలైజర్ షాపులో ఎరువుల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో పొందుపరచాలన్నారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు కచ్చితంగా రైతులకు రసీదులు ఇవ్వాలని ఏడీఏ బాబు నాయక్ స్పష్టం చేశారు. యూరియా కొరత లేదని ఎప్పటికప్పుడు కొరత లేకుండా రైతులకు ఆగ్రోస్ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. యూరియాతోపాటు రైతులు నానో యూరియానూ వాడాలని. దీనికోసం ఇప్పటికే రైతులకు మండలస్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నానో యూరియా వాడితే మంచి ఫలితాలు, దిగుబడులు వస్తాయని ఆయన రైతులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపుల్లో ఏర్పాటు చేసిన ధరల పట్టికను స్టాక్ వివరాలను పరిశీలించి.. యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మినా.. అధిక ధరలకు అమ్మినా చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే స్టాక్ రిజిస్టర్ , బిల్ బుక్స్ తనిఖీ చేసి రైతులకు కచ్చితంగా అన్ని వివరాలతో కూడిన బిల్లు ఇవ్వాలని ఫర్టిలైజర్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేష్ పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన నిందితుడు అరెస్ట్



**రాయపోల్ ఆగస్టు 5 ప్రజాజ్యోతి** ఇంట్లో ఎవరు లేని సమయంలో నగదు, బంగారం దొంగలించిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆగస్టు 2 శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుందని బాధితులు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి నిందితుడిని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని రాయపోల్ ఎస్ఐ కుంచెం మానస అన్నారు. మంగళవారం రాయపోల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బాగ్గరి లక్ష్మీ ఇంట్లో మధ్యాహ్నం ఎవరులేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడి ఇంట్లో ఉన్న రూ.30 వేల నగదు, అర్ధ తులం బంగారు కమ్మలను దొంగలించాడు.అది గమనించిన బాధితురాలు బాగ్గరి లక్ష్మి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.అట్టి దొంగతనానికి పాల్పడ్డ నిందితుడు బాగ్గరి మహేందర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడు వద్ద నుంచి దొంగిలించిన నగదు, బంగారం స్వాధీన చేసుకోవడం జరిగిందని రాయపోల్ ఎస్సై మానస పేర్కొన్నారు. ఏ ఎస్ ఐ క ృష్?రాజు హెడ్ కానిస్టేబుల్ కనకయ్య కానిస్టేబుల్ స్వామి

# తెలంగాణ ఉద్యమకారులు హామీలను అమలు చెయ్యాలి

-టీయు జెఏసి చైర్మన్ ప్రఫుల్ రాంరెడ్డి.



సిద్ధిపేట( ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు.మంగళవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో మిట్టపల్లి స్వరూప రాణి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారు అని,మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వ ృత్తి రిత్యా ఆర్థికంగా ఎంతో నష్టపోయినారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా హడక్ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు డా. వంగ గాలి రెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్వి శ్రీకాంత్, టియు జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జారెడ్డి, టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్, టీయుకెవి రాష్ట్ర అధ్యక్షులు ఎముల యాదగిరి, ఉపాధ్యక్షులు సుజ్జీ, లలిత, సుచరిత, ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్, బాకారం లావణ్య,జర్నలిస్ట్ పుట్ట రాజు, మన్నె గణేష్, కేఎన్పిఎస్ నాయకులు బిక్షపతి, రైతు సంఘం నాయకులు రామలింగారెడ్డి, బాలలక్ష్మి, పంబాల చిత్ర, చిన్నోజు సుదర్శన్, ఖాళీ ప్రసాద్, ఎల్లారెడ్డి,జంగం మాణిక్యం,నర్సింలు, క ృష్ణ? గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తాం

ఇంజనీరింగ్ కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి




**హుస్నాబాద్, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణం గాంధీ నగర్ గ్రామ శివారులో గల పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తులో కొనసాగుతున్న శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కాలేజీలో 160 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని డిపార్టెంటాల్ అటాచ్ హాస్టల్ సౌకర్యం లేని కారణంగా హాస్టల్ వసతి లేకనే చాలా మంది 2 వ విడత కౌన్సిలింగ్ లో వేరే కళాశాలలకు వెళ్ళారనీ ఇప్పటివరకు మొదటి సంవత్సరం అన్ని బ్రాంచ్ లలో 91 అడ్మిషన్ తీసుకున్నారని కాలేజ్ ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 3వ విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కళాశాల డిపార్టెంటాల్ అటాచ్డ్ హాస్టల్ లని పెడితే అడ్మిషన్ లు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్మిషన్ మాత్రం పోకుండా చూడాలని అన్నారు. అలాగే బాలుర, బాలికలకు వేరుగా తాత్కాలిక హాస్టల్ వసతి కొరకు అన్వేషణ చెయ్యాలని తహసిల్దార్ కు తెలిపారు. 250 పాలిటెక్నిక్ కళాశాల లో విద్యార్థులు మరియు ఇంజనీర్ విద్యార్థులు లకు సరిపడా నీటి కొరత రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ డి.ఈ తో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఐఓసి రోడ్ నుండి కళాశాల ప్రాంగణం వరకు సీసీ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు కొలతలు వేసి ఎస్టిమేట్ వెయ్యాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయించాలని డిపిఓకి ఫోన్ ద్వారా తెలిపారు. హుస్నాబాద్ పట్టణం నుండి కళాశాల వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో బస్సు సౌకర్యం కల్పిస్తానని అడ్మిషన్ పొందిన విద్యార్థులకు చదువు, మౌలిక వసతులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ లింగమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు

జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి

జనగామలో నూతన రేషన్ కార్డులు పంపిణీ



**హుస్నాబాద్, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. మంగళవారం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు.. విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొల్లిశెట్టి శివయ్య, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం

అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి

చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

ఏదైనా సమస్య ఉంటే మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్



**హుస్నాబాద్, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యమని, విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతిలోనే ఉందని విద్యార్థులను ఉద్దేశించి హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అక్కన్నపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ గర్ల్స్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బ ృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలన్నారు. కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య చదివి తలెత్తుకుని బతకాలి అన్నారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో, మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దన్నారు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలన్నారు. ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం అన్నారు. ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి కుటుంబ సమస్యలను చదువుతూ ముడి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్ సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం అన్నారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయని గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మమత, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బ ృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ క ృష్ణ? తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట అభివృద్ధి నిధులు తెస్తాం

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్**

**సిద్ధిపేట**



త్వరలోనే సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసి తీరుతామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి.ఫోటో ఏర్పాటు చేయకపోవడం వల్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేస్తున్నారు అని అన్నారు. దీనిని జీరి?ంచుకోలేని కొందరు టిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ హరీష్ రావు ఫోటోలు ఎందుకు పెట్టుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గారి ఫోటో పెట్టుకోమంటే ఎందుకు అనవసరంగా మాట్లాడుతున్నారు అని అన్నారు. శాంతియుతంగా మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్ లో కాంగ్రెస్ కౌన్సిలర్ లు ఫోటో ఏర్పాటు చేస్తే మచ్చ వేణుగోపాల్ రెడ్డి గారు అనే బీఆర్ఎస్ నాయకుడు దాడి చేశారని అంటున్నారు అని అన్నారు. దాడి చేసే సంస్కృతి కాంగ్రెస్ కు లేదని అది మీ సంస్కృతి ఉంది అని అందుకే కావాలని రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు అని అన్నారు. మునిసిపల్ చట్టంలో ఫోటో పెట్టాలని లేదు అని అంటున్న మచ్చ వేణు గోపాల్ రెడ్డి మార్కెట్ యార్డుల్లో ఇతర కార్యాలయాల్లో గతంలో కెసిఆర్ ఫోటో ఎలా పెట్టారు అని ప్రశ్నించారు. అధికారంలో ఉంటే మీకు ఒక రూల్ మాకు ఒక రూలా అని. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కార్యాలయాలలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలి అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి మా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరిక ృష? నిధులు తేస్తున్నారు అని మీలాగా ఆ పార్టీ ఈ పార్టీ అని చూడం అని అన్నారు. మునిసిపల్ లో అవినీతి జరుగుతుందని మీ కౌన్సిలర్లే అంటున్నారు. అవినీతికి చైర్మన్ పాల్పడ్డారా లేకుంటే బీఆర్ఎస్ కౌన్సిలర్లు అందరూ అవినీతికి పాల్పడ్డారా అనే విషయంపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మేజారిటీ స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటాం అని అన్నారు. రోడ్లు చూస్తేనే అభివృద్ధి కాదు అని కాలనీలలో సిసి రోడ్లు లేక మోరీలు లేక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మాత్రం సిద్ధిపేటలో అభివృద్ధి జరిగినట్లు భ్రమలో ఉన్నారు అని అన్నారు. ఎంతమంది అడ్డు వచ్చినా సరే సిద్ధిపేటలో ఎమ్మెల్యే క్యాంపు సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టుతామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు గయాజుద్దీన్ కిషన్ బాబా నజ్జు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాం.

**జిల్లా బీసీ వెలేర్ ఇంచార్జ్ అధికారి డి.నాగరాజమ్మ.**



**చిన్నకోదూరు ప్రజా జ్యోతి ఆగస్టు 5** విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా కృషి చేస్తానని జిల్లా బీసీ వెలేర్ ఇంచార్జ్ అధికారి డి.నాగరాజమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిన్నకోదూరులోని బీసీ హాస్టల్ సందర్శించారు. సోమవారం బీసీ హాస్టల్ విద్యార్థులు తమకు సంఘటన పాఠకులకు తెలిసింది. ఈ సందర్భరేగా ఆమె హాస్టల్ ను సందర్శించి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన విధంగా జరగకుండా చూసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ హాస్టల్లో దూర ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలే ఎక్కువగా ఉన్నారని ప్రతిరోజు వారి బాగోగులను చూసుకోవాలని వార్డెన్ కు సూచించారు. వారిపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనంతోపాటు రుచికరంగా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో పనిచేసిన సతీష్ పిల్లలకు ఎక్కువగా చనువుగా ఉండడంతో ఈ మధ్యకాలంలో అతడు విధులకు రాకపోవడంతో అతనే కావాలనడం సరైనది కాదని ఆమె తెలిపారు. అంతకుముందు టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు హాస్టల్లో సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ బీసీ వెలేర్ అధికారి బాపురాజు,ఎంఈఓ యాదవ రెడ్డి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు గుజ్జ రాజు, భానుచందర్, రాజశేఖర్ రెడ్డి, ఆనంద్, జానకి చందు తదితరులు ఉన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం



**కోహెడ, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలంలోని సముద్రాల అంగన్వాడి- 3 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భరేగా పుట్టిన వెంటనే తల్లిపాలను అందించడం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే ఇవ్వడం, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం, ఆరు నెలలు పూర్తైన తర్వాత అనుబంధ పోషకాహారం గురించి తల్లులకు ఐసిటిఎస్, సిడిపిఓ జయప్రద,సూచనలు అందించారు.అలాగే గర్భిణీ స్త్రీల గృహ సందర్శన, శ్రీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కవిత, హై స్కూల్ హెచ్ఎం, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు చింతకింది శంకర్, గ్రామ కార్యదర్శి తిరుపతి, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## రాయవరంలో గ్రామసభ రసాభాస

- పారిశుద్ధ్యంపై ప్రజల నిలదీత
- నిధులు లేకపోవడంతో నిర్వహణ కరువు



**జగదేవపూర్: ఆగష్టు 05(ప్రజాజ్యోతి)** ఊరిలో మురికి కాల్వలు నిండి కంపు కొడుతున్నాయి. విధి లైట్లు లేక వీధులన్నీ చీకటుమాయంగా ఉన్నాయి.. తాగునీళ్ల సరిగా రాక తిప్పాల పడుతున్నాం..అంటూ రాయవరం గ్రామస్తులు మంగళవారం జరిగిన గ్రామసభలో అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భరేగా బిఎస్పీ నియోజకవర్గ నేత గుర్రం ఎల్లం, గ్రామ నాయకులు మాట్లాడుతూ వారం రోజులుగా గ్రామంలో సరిగా తాగునీరు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడం లేదని తెలిపారు. విధి లైట్లు రాక నెలలు గడుస్తున్నాయని, రాత్రి రాయవరంలో చీకట్లు కమ్ముకుంటున్నాయని వాపోయారు. నడవలేని పరిస్థితులు ఉన్నాయని భయంతో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి కాల్వలు శుభ్రం చేయక కాలనీలన్నీ కంపు కొడుతున్నాయని వాపోయారు. అసలే వర్షకాలం ఆపై వ్యాధులు వచ్చే కాలం కంపుతో రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. నిండి నెలలు గడుస్తున్న పరిశుభ్రంగా తీయడం లేదన్నారు. గ్రామ కార్యదర్శిని అడిగితే నిధులు లేవని చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీకి సంబంధించిన బకాయిలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కొరారు.

## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

**హైదరాబాద్ :** సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు.సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్దాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్డడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్దాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించే? ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా అమోఈ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు.